ప్రజాశక్తి
బుధవారం 9 ఆగస్టు 2023 | 5 | శ్రీకాకుళం



నేడు జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని డిఎల్‌టిసి ఆవరణలో ఈనెల 9వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధికల్పన అధికారి కె.సుధ, డిఎల్‌టిసి ఎడి వై.రామ్మోహన్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మణప్పురం ఫైనాన్స్‌లో 25 ఫీల్డ్ అసిస్టెంట్లు, 2050 హెల్త్‌కేర్‌లో నర్సింగ్ పోస్టుల్లో నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ ఉన్న అర్హత గల వారు ఫీల్డ్ అసిస్టెంట్లుగా జిల్లాలో పనిచేయాల్సి ఉంటుందని, నర్సింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు విశాఖ నగరంలో సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లోని మేథా సెర్వో డ్రైవ్ సంస్థలో ఫిట్టర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ మెకానికల్, వెల్డర్ పోస్టుల్లో అప్రెంటిస్‌గా పనిచేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నెలకు రూ.13,500 స్టైఫండ్‌తో పాటు ఇఎస్ఐ, ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు.

ప్రభుత్వ లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి

- డ్రాపౌట్స్‌పై ఇంటింటా సర్వే
- సిఎంఒ సిఇఒ సమీర్‌శర్మ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టిసారించాలని ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ సమీర్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌తో కలిసి సమీక్షించారు. మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గర్భిణుల వివరాలు సేకరించి, వారిలో రక్తహీనత లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులు, పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత ఐసిడిఎస్ అధికారులపై ఉందన్నారు.

ప్రతినెలా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నన్నా, పర్యవేక్షణ లేకపోవడం వల్ల రక్తహీనత శాతాన్ని తగిగంచలేకపోతున్నట్లు తెలిపారు. ప్రతి నెలా గర్భిణుల వివరాలతో పాటు రక్తహీనత ఏ దశలో ఉందో గుర్తించి, మరుసటి నెలలో వారిలో ఎంతమేరకు మెరుగుపడిందో పరిశీలించాలని సూచించారు. సరుబుజ్జిలి మండలం కొండవలస, ఇచ్ఛాపురం మండలం లాలాపేట, నరసన్నపేట రూరల్, కోటబొమ్మాళి మండలం లఖందిడ్డి, పోలాకి మండలం ఈదులవలసలో రక్తహీనత ఎక్కువగా ఉందని, ఆ గ్రామాలపై మరింత శ్రద్ధ చూపాలన్నారు.

డ్రాపౌట్స్‌పై ఇంటింటా సర్వే

బడి మానేసిన పిల్లలు (డ్రాపౌట్స్) గురించి వాలంటీర్ల ద్వారా తెలుసుకొని, వారిని తిరిగి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల తల్లితండ్రుల ఇంటింటికి వెళ్లి వారితో మాట్లాడి బడికి వెళ్లేలా చేయాలని సూచించారు. కొన్నిచోట్ల డ్రాపౌవుట్స్ ఉన్నాయని, అవి లేకుండా విద్యాశాఖాధికారులు చొరవ చూపాలన్నారు. ఇంటింటి సర్వే చేసి శత శాతం డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న సిఎంఒ సిఇఒ సమీర్ శర్మ

జిల్లాలోని 550 ఆస్పత్రుల్లో 4,834 పడకలు ఉండగా వాటి నుంచి వచ్చే బయో మెడికల్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ చేయాలని సూచించారు. వ్యర్థాలను తరలించేందుకు అవసరమైన రవాణా సదుపాయం కల్పించాలని, వాటికి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తరచూ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ పరిశ్రమలు, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సిపిఒ వి.ఎస్.ఎస్.ఎల్ ప్రసన్న, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకటరామన్, ఐసిడిఎస్ పీడీ జి.జయదేవి, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, కాలుష్య నియంత్రణ మండలి జెడి ఎ.సుబ్బారావు, పర్యవేక్షక ఇంజినీర్ ప్రసాదరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రామారావు నాయుడు, ఎఇఇలు పద్మావతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జీడి కొనుగోళ్లపై విధానం రూపకల్పన

- ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు డ్రామాలు
- వంశధార ప్రాజెక్టును కొనసాగించారంతే
- తన ఖాతాలో వేసుకునే హక్కు లేదు
- రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జీడి పిక్కల కొనుగోళ్లు, మద్దతు ధరపై ఒక విధానాన్ని రూపకల్పన చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు ఆందోళన చేయడం, వారిలో ఆవేదన ఉండటం వాస్తవమే అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న తాను రైతుల ఆందోళనను పట్టించుకోలేదనడం సరికాదన్నారు. నిర్దిష్ట విధానం రూపకల్పన చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు డ్రామాలు

ప్రాజెక్టుల సందర్శన పేరుతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డ్రామాలాడుతున్నారని విమర్శించారు. వంశధార ఫేజ్-2 స్టేజ్-2కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రూపకల్పన చేస్తే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిని నింపడానికి హిరమండలం వద్ద ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించారని చెప్పారు. వంశధార పనులను చంద్రబాబు కొనసాగించారే తప్ప దాన్ని తన ఖాతాలో వేసుకునే హక్కు లేదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి జిఒ ఇచ్చి భూసేకరణ కూడా చేయలేదని విమర్శించారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ కూడా వైఎస్ హయంలో వచ్చిందేనని, చంద్రబాబు దాన్నీ పూర్తి చేయలేకపోయారని చెప్పారు. నేరడి బ్యారేజీపై ఒడిశాతో వివాదాలున్న నేపథ్యంలో సైడ్‌వియర్ కాలువ ఆలోచన చేసింది వైఎస్ అని తెలిపారు. చంద్రబాబుకు ఎందుకు ఇటువంటి ప్రత్యామ్నాయాలు అమలు చేయలేదని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అన్యాయం జరిగితే, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి అదనపు పరిహారం ఇచ్చామన్నారు. మూలపేట పోర్టు ఆర్ అండ్ ఆర్ కాలనీ శంకుస్థాపనను నిర్వాసితులు బహిష్కరించడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ విశాఖ, గంగవరం పోర్టుల నిర్మాణం కోసం భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఏళ్ల తరబడి సాగాయని చెప్పారు. మూలపేటలో మాత్రం ఏడాదిలోనే భూసేకరణ, చెల్లింపులు పూర్తయ్యాయని, చిన్న చిన్న విషయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైసిపి నాయకులు శిమ్మ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

25న 'చలో విజయవాడ'

ముగిసిన విఆర్‌ఎల దీక్ష

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 25న చలో విజయవాడ చేపడతామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, విఆర్‌ఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అల్లు సత్యనారాయణ హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యాన విఆర్‌ఎలు కలెక్టరేట్ సమీపాన జ్యోతిరావు పూలే పార్కు వద్ద చేపట్టిన 36 గంటల నిరసన దీక్ష మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో రెవెన్యూ సేవల్లో అత్యంత కీలకంగా ఉన్న విఆర్‌ఎలను పార్టుటైమ్ ఉద్యోగులని చెప్పి పూర్తిస్థాయిలో సేవలకు వినియోగిస్తున్నారని చెప్పారు. వారికి పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు ఇచ్చే డిఎలను విఆర్‌ఎలకు గతంలో చెల్లించి వాటిని తిరిగి వేతనాల నుంచి ఇప్పుడు రికవరీ చేస్తున్నారని చెప్పారు. దీనివల్ల అరకొర జీతాలతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రికవరీని నిలుపుదల చేసి డిఎలను యదాతథంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనారోగ్య కారణాలతో విఆర్‌ఎ అస్వస్థతకు గురైనపుడు వారి కుటుంబంలో ఒకరు నామినీలుగా విధులు నిర్వర్తిస్తున్నారని, బ్రిటిష్ కాలం నుంచి ఈ విధానం కొనసాగుతోందన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు

నామినీలుగా పనిచేస్తున్న వారసులను విఆర్‌ఎలుగా గుర్తించాలన్నారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగోన్నతులు 30 శాతానికి పెంచి అర్హులైన వారందరికీ ఉద్యోగోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సూర్యనారాయణ, టి.త్రినాథరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 1500 మంది విఆర్‌ఎలు పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందిన వారేనని చెప్పారు. కనీస వేతనాలు చెల్లించకపోగా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలనూ అందించడం లేదన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

రేపు చంద్రబాబు రాక

- వంశధార రిజర్వాయర్ పరిశీలన
- కొత్తూరులో బహిరంగ సభ
- సాగునీటి పాజెక్టులపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, ఆమదాలవలస

సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఈనెల పదో తేదీన జిల్లాకు రానున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వెల్లడించారు. శ్రీకాకుళం, ఆమదాలవలసలోని టిడిపి కార్యాలయాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బూర్జ మండలం పాలవలసకు ఉదయం పది గంటలకు చేరుకుంటారని, అక్కడ ఆయనకు స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. పాలవలస నుంచి మదనాపురం మీదుగా చిగురువలస వద్ద వంశధార-నాగావళి అనుసంధానం కాలువ, హిరమండలంలో వంశధార రిజర్వాయర్‌ను పరిశీలిస్తారని తెలిపారు. హిరమండలంలో నిర్వాసిత రైతులతో సమావేశ అనంతరం కొత్తూరులో బహిరంగ సభలో ప్రసంగిస్తారని వివరించారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.62 వేల కోట్లు ఖర్చు చేసి, దాదాపుగా పూర్తయ్యే దశకు తీసుకొచ్చామన్నారు. గత నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ఎక్కడా పనులు చేపట్టకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. మరోవైపు ప్రాజెక్టుల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపిస్తోందన్నారు. నాగావళి-వంశధార నదుల అనుసంధానానికి టిడిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, పనులు ప్రారంభ దశలో ఉండగానే వైసిపి ప్రభుత్వం వాటిని ఆపేసిందని విమర్శించారు. చివరి దశలో ఉన్న వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ఇప్పుడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామంటూ కొత్త పల్లవి అందుకుందన్నారు. టిడిపి హయాంలో వంశధార ప్రాజెక్టు కోసం రూ.954 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఇద్దరు మంత్రులు, స్పీకర్ ఉన్నా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిధులు ఎందుకు తెచ్చుకోలేకపోయారని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పూర్తి చేయడం లేదని ఆరోపించారు. సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, బొనిగి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరం జరిగిన వెంటనే ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సాక్ష్యాధారాలు సేకరించాలన్నారు. దర్యాప్తులో నైపుణ్యాన్ని పెంచుకుని కేసుల్లో పురోగతి సాధించాలని సూచించారు. నేర విధానం, పాత నేరస్తుల జాబితా వివరాలను పరిశీలించి వేలిముద్రలు ఇతర ఆధారాలతో సరిపోల్చుకొని నిందితులను పట్టుకోవాలన్నారు. ఆస్తి నేరాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని చెప్పారు. మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలన్నారు. పోలీస్‌స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి, వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిదిలో ఎక్కువ, తీవ్ర నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు తెరవాలని, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులు, పోక్సో వంటి ముఖ్యమైన కేసుల్లో ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా దర్యాప్తును పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేసి సదురు వ్యక్తులను కోర్టు ముందు హాజరు పరచాలన్నారు. దర్యాప్తు పూర్తయిన ప్రతి కేసు ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం సిసిటిఎన్‌లో నమోదు చేయాలని తెలిపారు. సైబర్ మోసాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎఎస్‌పి జె.తిప్పేస్వామి చిత్తూరు ట్రాఫిక్ డిఎస్‌పిగా, శ్రీకాకుళం డిఎస్‌పి వై.శృతి ఆత్మకూరు డిఎస్‌పిగా పనిచేసిన సమయంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి నుంచి వచ్చిన ప్రశంసాపత్రాలను ఎస్‌పి వారికి అందజేసి, అభినందనలు తెలిపారు. సమావేశంలో ఎఎస్‌పిలు టి.పి విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి, డిఎస్‌పి వై.శృతి, శ్రీకాకుళం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

జలశక్తి మిషన్‌తో జిల్లాకు తాగునీరు

కేంద్రమంత్రికి ఎంపీ వినతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జలశక్తి మిషన్ నిధులతో శ్రీకాకుళం జిల్లా ప్రజలకు తాగు నీరందించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో మంగళ వారం ప్రత్యేకంగా భేటీ అయి జిల్లా ప్రజలకు రక్షిత నీరు అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జిల్లాలో 31 శాతం ఆవాసాలకే తాగునీరు సరఫరా అవుతోందని చెప్పారు. రక్షిత మంచినీరు అందకపోవడంతో, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. జిల్లాలో దశాబ్ద కాలంలో వందలాది మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో మృత్యువాత పడడంతో పాటు వేలాది మంది వ్యాధుల బారిన పడి అవస్థలు పడుతున్నారని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని ప్రజలందరికీ సురక్షిత నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జలశక్తి మిషన్ పథకం లక్ష్యం నీరుగారిపోతోందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జల జీవన్ మిషన్ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా ఒక్క రూపాయి కూడా నిధులు వినియోగించుకోలేదనే విషయాన్ని ప్రస్తావించారు. ఈ ఏడాది కేవలం 5,069 కుళాయి కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేశారని చెప్పారు. దీనిపై దృష్టిసారిస్తానని ఆయన ఎంపీతో చెప్పారు.



కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ

12న 12 గంటల నిరసన : ఫ్యాప్టో

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ వద్ద 12 గంటల నిరసన ప్రదర్శనను చేపడుతున్న ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మజ్జి మదన్మోహన్ తెలిపారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రధానోపాధ్యాయుల సంఘ కార్యాలయంలో ఫ్యాప్టో సభ్య సంఘాల సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు, రీఅపోర్షన్‌మెంట్ జరిగి రెండు నెలలు కావస్తున్నా, రాష్ట్రంలో సుమారు 55 వేల మంది ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పనితీరు మార్చుకోవాలన్నారు.

ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ కొమ్ము అప్పలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పనిభారం పెంచుతున్నారన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలోనే పరీక్షలు రాయాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా ఉన్న జిఒ నంబరు 117ను రద్దు చేయాలని డిమాండ్ చేవారు. సమావేశంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి రమణ, ఎపిటిఎఫ్ (1938) నాయకులు టి.చలపతిరావు, డిటిఎఫ్ నాయకులు పి.కృష్ణారావు, హరిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అలా చేస్తే చొక్కా పట్టుకుని నిలదీయండి

- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకొస్తే జగన్మోహన్ రెడ్డిలా ప్రజలను మోసం చేయకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలనూ అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయకపోయినా గ్రామాలకు వచ్చినప్పుడు చొక్కా పట్టుకొని నిలదీయాలన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షులు తమ్మినేని సుజాత అధ్యక్షతన టెక్కలి నియోజకవర్గ మహిళలతో మహిళా మహాశక్తి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అంతకుముందు మహాశక్తి రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి అయినా ఐదేళ్లు పాలించిన తర్వాత అక్కడక్కడా కొంత వ్యతిరేకత ఉండడం సహజమని, జగన్మోహన్ రెడ్డికి మాత్రం రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఉందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన వాటా, పరిపాలన భాగస్వాములు చేసింది టిడిపి వ్యవస్థాపకులు కీ.శే ఎన్.టి రామారావు అని కాగా, చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు అన్ని ఉద్యోగాల్లో అవకాశం కల్పించారని చెప్పారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకొచ్చాక మద్యపాన నిషేధంపై తొలి సంతకం చేస్తానన్న జగన్, ఆ హామీని నెరవేర్చకపోగా నాసిరకం మద్యాన్ని తయారు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పథకాలతో ప్రజల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని గొప్పలు చెప్తున్నారని, నిత్యావసర ధరలు, విద్యుత్, బస్సు తదితర ఛార్జీలు పెంచి ప్రజల నుంచి తిరిగి దోచుకుంటున్నారని విమర్శించారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, వైసిపి ప్రభుత్వం ఇక రోజులు లెక్క పెట్టుకోవాల్సిందేనన్నారు. టిడిపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, కడప జిల్లా పులివెందులలో చంద్రబాబు పర్యటనకు పోటెత్తిన జనమే అందుకు ఉదాహరణ అని అన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షులు పూజారి శైలజ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాల అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు హరివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కింజరాపు అచ్చెన్నాయుడు

విద్యుత్ ఛార్జీల పెంపుపై వాడివేడి చర్చ

ప్రజాశక్తి- పలాస

విద్యుత్ బిల్లులు పెంపుతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత నెల కన్నా ఈ నెల విపరీతంగా విద్యుత్ బిల్లులు రావడం ఏమిటని మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉంగ సాయికృష్ణ విద్యుత్ అధికారులకు నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఉంగ ప్రవీణ అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్యుత్ బిల్లులు ఇష్టానుసారంగా పెంచడం సరికాదన్నారు. తర్లాకోట సర్పంచ్ కొర్ల సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తర్లకోట, కైజోల, దానగోర గ్రామాల్లో రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేసి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. రెంటికోట, మాకన్నపల్లి సర్పంచ్ లు శాసనపురి తిరుమలరావు, సైని దేసయ్య మాట్లాడుతూ సచివాలయంలో పని చేస్తున్న విద్యుత్ లైన్‌మేన్లు అందుబాటులో ఉండడం లేదని, ఏ పని చెప్పినా చేయడంలేదని విద్యుత్ శాఖ ఎఇ విద్యాసాగర్ దృష్టికి తీసుకెళ్లారు. మండల కో-ఆప్షన్ సభ్యులు పొట్నూరు జోగారావు మాట్లాడుతూ చిన్నమేఘం చేసిన విద్యుత్ సరఫరా


విద్యుత్ ఉద్యోగులను నిలదీస్తున్న సంతోష్‌కుమార్

నిలిపివేస్తున్నారని, ఒక రోజు సుమారు 284 సార్లు విద్యుత్ ఇస్తూ ఆపడం చేశారని అన్నారు. ఇలాయితే ప్రజలు ఇబ్బంది పడరా? అంటూ నిలదీశారు. సాయికృష్ణ మాట్లాడుతూ వంశధార ఎస్ఇ మాటలన్నీ అబద్ధాలేనని, వంశధార నీరు రాకుండా వచ్చేసిందని మంత్రి సీదిరి అప్పలరాజుకు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఏడాదైనా వంశధార నీరు శివారు భూములకు అందిస్తారా? లేదా? అని వంశధార అధికారులను నిలదీశారు. పంచాయతీరాజ్‌శాఖ ఎఇఇ పార్వతి మాట్లాడుతున్న సమయంలో పెదంచల సచివాలయం నిర్మాణంపై వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు, పెదంచల సర్పంచ్ వరిశ రామారావు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో వాగ్వాదం చేసుకున్నారు. వ్యవసాయ శాఖ ఎఒ పొలారావు మాట్లాడుతున్న సమయంలో వైస్ ఎంపిపి, సాయికృష్ణ కలుగజేసుకుని ఈ-క్రాప్ సక్రమంగా నిర్వహించడం లేదని, ఈ-క్రాప్‌పై గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష జరుగుతున్న సమయంలో సాయికృష్ణ మాట్లాడుతూ వెంకటాపురం పిహెచ్‌సి వజ్రపుకొత్తూరు మండలంలో ఉన్నా, ఆ పిహెచ్‌సి సేవలు పూర్తి స్థాయిలో పలాస మండలానికి అందుతున్నాయని అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించే సమయంలో ఎంపిపిని ఎందుకు ఆహ్వానం పలకడం లేదని, వచ్చే అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆహ్వానించాలని సూచించారు. కమిటీ చైర్మన్గఆ ఎంపిపిగా నియమించాలని, ఈ విషయాన్ని కలెక్టర్‌కి రాత పూర్వకంగా వైద్యాధికారులే ఇవ్వాలని అన్నారు. ఇదే విషయంపై ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు మాట్లాడుతూ తానూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపిపి సవర దాలమ్మ, పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


కాలువలు నిర్మించాలని కోరుతున్న మహిళలు

కాలువలు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామంలో కాలువలు నిర్మించి మురుగు నీరు పోయేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీహరిపేట, గోవిందపురం గ్రామస్తులు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరారు. మండలంలోని గాజులకొల్లివలస పంచాయతీ రాధాకృష్ణాపురం, కామినాయుడుపేట, శ్రీహరిపురం, గోవిందపురం గ్రామాల్లో రూ.31 కోట్ల నిధులతో జల జీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణాపురంలో కొన్నేళ్లుగా తాగునీరు లేక నానా ఇబ్బందులకు గురయ్యామని మహిళలు వాపోయారు. అనంతరం శ్రీహరిపురం గ్రామంలో కాలువలు లేక ఇక్కట్లు పడుతున్నామని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. గోవిందపురంలో కాలువలు, రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. త్వరలో అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, సర్పంచ్ ప్రతినిధి మెండేటి కుర్మారావు, బొడ్డేపల్లి రాజశేఖర్, పేడాడ శ్యాంసుందర్రావు, చింతాడ అప్పారావు, బొడ్డేపల్లి రామకృష్ణ, పేడాడ రమణమూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

టిడిపి హయాంలోనే మహిళలకు అన్యాయం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి హైదరాబాద్‌లో అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలపడానికి వెళ్తే గుర్రాలతో మాజీ సిఎం చంద్రబాబు హయాంలో తొక్కించారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ గొండెలి సుజాత స్వగృహంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మహిళా అధికారితో ప్రవర్తన తీరును ప్రజలకు అందరికీ తెలుసని, ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు చట్ట సభలో 60 శాతం పదవుల్లో ఇచ్చి ఉప ముఖ్యమంత్రిని చేశారని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్‌గా మారి చంద్రబాబుకి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పలాసలో 200 పడకల కిడ్నీ ఆస్పత్రి మంజూరు చేసి పనులు వేగవంతం చేస్తున్నామని, త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఉద్దానం ప్రాంతానికి తాగునీరు కోసం ఆఫ్‌షోర్ నుంచి తరలిస్తున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు మహిళా విభాగం అధ్యక్షులు చింతాడ మంజు, ఎంపిటిసి పీత హేమలత, వాకాడ శ్రీధర్ రెడ్డి, దవళ కృష్ణారావు, చంటి తదితరులు ఉన్నారు.

రోడ్ల నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన హడ్డివాడ, కేరాసింగి, చందనగిరి చేపడుతున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం పరిశీలింఆచరు. అనంతరం గిరిజన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు పరిష్కార మార్గం చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, మండల పార్టీ కన్వీనర్ పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ఇబ్బందులకు మోక్షం

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని తండ్యాం పంచాయతీ గూనానపేటకు వెళ్లే రహదారిలో వంతెన వద్ద నెలకొన్న ఇబ్బందులను మంగళవారం సర్పంచ్ ప్రతినిధి కిల్లాన భాస్కరరావు తొలగించారు. గ్రామం వద్ద గెడ్డనీరుపోయే కాలువపై వంతెన నిర్మించినా వరదనీరుకు కోతకు గురై రాకపోకలు సాగిం చలేని పరిస్థితి నెలకొంది. దీంతో సర్పంచ్ ప్రతినిధి తన సొంత నిధులతో కంకరను వేసి ప్రొక్లెయినర్‌తో చదును చేశారు. దీంతో ఎట్టకేలకు రహదారిలో ఏడాదిగా పడుతున్న ఇబ్బందులు తొలగించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మట్టిని చదును చేస్తున్న ప్రొక్లెయినర్

ఓటరు సర్వేకు సహకరించాలి

ఆర్‌డిఒ శాంతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఇంటింటి ఓటర్ల సర్వేకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఆర్‌డిఒ బొడ్డేపల్లి శాంతి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటా ఓటరు నమోదు సర్వేను బిఎల్‌ఒలతో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలూ సహకరించాలని కోరారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 49 శాతం పూర్తి చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 859 మంది కొత్త


మాట్లాడుతున్న ఆర్‌డిఒ శాంతి

ఓటర్ నమోదు చేసుకున్నారు. ఈ సర్వేను తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ఎస్.గణపతిరావు, వై.వి.ప్రసాదరావు, బి.రమేష్‌కుమార్, ఎస్.రమణారావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మురళీధర్‌నాయక్, వైసిపి నుంచి గురుగుబెల్లి శ్రీనివాసరావు, టిడిపి నుంచి బి.వి.రమణమూర్తి, కాంగ్రెస్ నుంచి బస్వా షణ్ముఖరావు, బిజెపి నుంచి చింతాడ అప్పారావు పాల్గొన్నారు.


పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

నిర్వాసితుల భూములు పరిశీలన

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్వాసిత గ్రామాలైన మూలపేట, విష్ణుచక్రం భూములను సిపిఐ నాయకులు మంగళవారం పరిశీలించింది. పోలీసుల సహకారంతో రెవెన్యూ అధికారులు ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించారు. నిర్వాసిత రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు అధికారులు గ్రామస్తులతో చర్చించి ఎకరాకు రూ.50 లక్షలు చెల్లించాలన్నారు. పంటను ధ్వంసం చేసిన భూములకు ఎకరాకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే యూత్ ప్యాకేజీ వయసు అర్హతను 2025 వరకు కట్ ఆఫ్ డేట్‌ను పొడిగించాలన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. లేదంటే ఇళ్లు కట్టుకోవడానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. స్పందించి ఈ గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాపర వెంకటరమణ, మొజ్జాడ యుగంధర్, కొన్న శ్రీనివాసరావు, గ్రామ నాయకులు జీరు సుందరరావు, నారంనాయుడు, కేశవరావు పాల్గొన్నారు.


పవిత్ర మృతదేహం

గిరిజన యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి- మెళియాపుట్టి

అనారోగ్యంతో బాధపడుతూ గిరిజన యువతి సవర పవిత్ర (19) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గొల్లబంజీరుకు చెందిన పవిత్ర కొంతకాలంగా ఫిట్స్, టివి, పచ్చకామర్లతో బాధపడుతుంది. మందులు వాడుతున్నా నయం కాలేదు. తండ్రి చిన్నప్పుడే మృతి చెందారు. ఐదుగురు అక్కచెల్లెళ్లతో తల్లి పోషిస్తోంది. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే. ఎప్పటికీ జబ్బు నయం కాకపోవడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎక్కువయ్యాయి. తనవల్ల తల్లికి మరింత భారం కాకూడదని మనస్తాపానికి గురై ఈ నెల 6న గడ్డి మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యులు టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి.రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈశ్వరరావుకు డాక్టరేట్

ప్రజాశక్తి- ఎచ్చెర్ల


పట్టాను అందుకుంటున్న ఈశ్వరరావు

శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో యోగా విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న జి.ఈశ్వరరావు డాక్టరేట్‌ను సాధించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం యోగా విభాగంలో మల్టీ పర్స్పెక్టివ్స్ అఫ్ యోగా-ఎ ఫిలోసోఫికల్ స్టడీ పరిశోధనను ఆచార్య కె.ఆర్.రజని పర్యవేక్షణలో విజయవంతగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన ఈశ్వరరావును ట్రిబుల్ ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, గేదెల రవి, పిఆర్ఒ షణ్ముఖ పాల్గొన్నారు.

రేపు వికలాంగుల, వయోవృద్ధుల గుర్తింపు శిబిరం

కోటబొమ్మాళి: ఈ నెల 10న పాతపట్నం ఎఎంసి యార్డులో వికలాంగుల, వయోవృద్ధుల బహుళ ప్రయోజన గుర్తింపు శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కె.ఫణీంద్ర కుమార్ మంగళవారం తెలిపారు. జిల్లా విభిజన ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యాన అలిమ్‌కో సంస్థ హైదరాబాద్ సహకారంతో చేతికర్రలు, వాకర్లు, మూడు కాళ్లచేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, వీల్‌చైర్లు, చెవి వెనుక ధరించే వినికి యంత్రం, కృత్రిమ దంతాలు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు.

చంద్రబాబు పర్యటనను

విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- బూర్జ


విశ్వప్రసాద్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ కోరారు. మంగళవారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు తన పర్యటనలో భాగంగా గురువారం పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మీదుగా బూర్జ మండలం పాలవలస గ్రామానికి చేరుకుంటారని అన్నారు. అక్కడ నుంచి మదనాపురం, సరుబుజ్జిలి కూడలి మీదుగా చిగురువలస వద్ద వంశధార, నాగావళి నదుల అనుసంధాన కాలువ అసంపూర్తి పనులను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం హిరమండలంలోని వంశధార రిజర్వాయరు పనులను పరిశీలిస్తారని వివరించారు. కొత్తూరు మండల కేంద్రంలో రోడ్ షో, బహిరంగసభ ఉంటుందని చెప్పారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


సంతబొమ్మాళి : కిట్లను పంపిణీ చేస్తున్న జగన్నాయకులు

పౌష్టికాహారంతో ఆరోగ్యం

సంతబొమ్మాళి : అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు పౌష్టికాహారం హెచ్‌టిఆర్ కిట్లను ఎపిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బాలబాలికలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కిట్లను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉప సర్పంచ్ కె.దామోదర్ వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం జరుగుతుందని అమలపాదు సర్పంచ్ దున్న రత్నం బాలరాజు అన్నారు. టేక్ హోమ్ రేషన్ పథకంలో భాగంగా అమలపాడు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు రేషన్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయాలనే గత ప్రభుత్వ నిర్ణయం వల్ల కేంద్రాలకు రావడానికి గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడేవారని అన్నారు. కార్యక్రమంలో కారాడ గిరి, లింగరాజు, ఢిల్లీరావు, కామరాజు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ఇచ్ఛాపురం : శిక్షణలను గ్రామ సంఘ అధ్యక్షులు, సహాయకులు, సిసిలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఎపిఎం ప్రసాదరావు అన్నారు. వెలుగు కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిసింది. కార్యక్రమంలో మండలంలోని 37 గ్రామ సంఘ అధ్యక్షులు, 35 విఒఎలు, సిసిలు రామకృష్ణ, మోహనరావు, అకౌంటెంట్ మోహిని, ఆపరేటర్ విష్ణు, బాబు పాల్గొన్నారు.

'ఐతమ్' ఎంబిఎ విద్యార్థులకు శిక్షణ


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

టెక్కలి రూరల్ : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల రెండో ఏడాది ఎంబిఎ విద్యార్థులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన సిఎంఎక్సెన్స్ సెంటర్లో 'డేటా ఎనాలసిస్ యూజింగ్ పైతాన్' అనే అంశంపై ఆరు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. 'ఎక్స్పోజరై డేటా మేనిపులేషన్ యూజింగ్ షేప్', ఎక్స్పోజర్పైడేటా ఎనలైసిస్ యూజింగ్ పండాస్, క్లీనింగ్ యూజింగ్ పండాస్, ఎక్స్పోజర్స్ డేటా విజుయులైజేషన్ యూజింగ్ సీబోర్న్ తదితర అంశాలపై ఎంబిఎ విద్యార్థులకు సైతం శిక్షణ ఇవ్వడం వల్ల ఆయా రంగాల్లో తగిన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎంబిఎ హెచ్చఓడి డాక్టర్ బి.శివకుమార్, ఎపిఎన్‌ఎస్‌ఎసి స్పాక్ డాక్టర్ వి.అశోక్‌కుమార్, ఎంబిఎ కో-ఆర్డినేటర్ గోపాలకష్ణ, సిఎంస్ ఎక్సెన్స్ సెంటర్ కో-ఆర్డినేటర్ కె.బి. అనూషలు ఈ తరగతులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

ఎంపీ నిధులతో భవన నిర్మాణాలు

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ, మండలంలో సామాజిక భవన నిర్మాణాలకు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తన గ్రాంట్ నుంచి రూ.20 లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. రత్తకన్న నాయుడు వీధిలో రూ.5 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనం నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. అలాగే మధకపురం, బాలకృష్ణాపురం గ్రామాల్లోనూ కమునిటీ భవనాల నిర్మాణాలకు ఎంపీ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో మొదటి విడతగా నాలుగు కమ్యూనిటీ భవనం నిర్మాణాలకు రూ.పది లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా బెంతుఒరియా యువకులు తమకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యేకు వివరించారు. కుల


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అశోక్

ధ్రువీకరణ ధ్రువపత్రం జారీ చేయపోవడంతో అనేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాళ్ల జయదేవ్, సాలిన ఢిల్లి, దక్కత ఢిల్లీరావు, టిడిపి కౌన్సిలర్ పి.తవిటయ్య, కాళ్ల దిలీప్‌కుమార్ యాదవ్, ఆసీ, లీలారాణి, సుభాష్ రౌలో, నంధిక జాని, నందిగాం కోటేశ్వరరావు, జిలానీ, జానికిరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ రాము

వ్యసనాలతో జీవితాలు దుర్భరం

కవిటి: మనిషి వ్యసనాలకు బానిసైతే జీవితాలు దుర్భరమవుతాయని ఎస్ఐ కె.రాము అన్నారు. మత్తుపదార్థాల వాడకంతో కలిగే అనర్థాలు, బాలిక సంరక్షణ అంశాలపై శ్రీకాకుళం పోలీస్ శాఖ ఆధ్వర్యాన స్ఫూర్తి టీం మండలంలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అనేక కుటుంబాల విచ్ఛిన్నానికి వ్యసనాలే మూల కారణమని అన్నారు. చిన్న వయసులోనే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తమ పిల్లల నడవడికను గమనిస్తూ ఉండాలన్నారు. అవసరమైనప్పుడు మందలించాలని సూచించారు.

'మహాశక్తి'తో మహిళా సాధికారిత

లావేరు : భవిష్యత్‌కు గ్యారంటీ మేనిఫెస్టోలో భాగమైన మహాశక్తి ద్వారానే మహిళ సాధికారత సాధ్యపడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముప్పిడి సుజాత అన్నారు. మండలంలోని అప్పాపురంలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ గ్యారంటితో రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. వైసిపిలో మహిళలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో


పోస్టర్లను అందజేస్తున్న నాయకులు

విజయనగరం పార్లమెంట్ అధికార ప్రతినిధి గంటా సంద, జి.సిగడాం తెలుగు మహిళా అధ్యక్షులు బోర పార్వతి, తెలుగు యువత అధ్యక్షులు గంట్యాడ మహేష్, గంట్యాడ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతు శిరీష అన్నారు. మండలంలోని వెంకటాపురంలో ఉంగ భుజంగరావు, నీలాపు కృష్ణారావు, గుండేటి బాలరాజు నేతృత్వంలో 86 కుటుంబాలు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలోకి చేశారు. ఈ మేరకు టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దుశ్చర్యలు నచ్చకపోవడంతో టిడిపిలోకి భారీగా చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరాడ మెహనరావు, పిరికట్ల విఠల్‌రావు, గొరకల వసంతస్వామి, కర్ని రమణ, పుచ్చ ఈశ్వరరావు, తాతారావు, కూర్మారావు, అరసవల్లి ఉమామహేశ్వరరావు, కణితి సురేష్, మెట్ట రమణ, కొడ రామన్న పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి

పలాస : విప్లవ గాయకుడు గద్దర్ మృతి తనకు తీవ్రంగా కలచివేసిందని గౌతు శిరీష అన్నారు. టిడిపి కార్యాలయంలో గద్దర్ మృతికి సంతపసభ నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, దాసరి తాతారావు, బడ్డ నాగరాజు, వడ్డీ యాదగిరి పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, దళితులపై


వజ్రపుకొత్తూరు : పార్టీలోకి ఆహ్వానిస్తున్న గౌతు శిరీష

చిన్నచూపు చూస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆరోపించారు. పలాస టిడిపి కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలో ఉన్న టిడిపి దళిత నాయకులతో సమావేశం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం దళితులకు కేటాయించిన నిధులు పక్కకు మళ్ళిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, దళిత నాయకులు పట్ట మలేషు, చెల్లూరు రామకృష్ణ, వి.దాలయ్య, క్రాంతి, సంతోష్, కాంతారావు, రామారావు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

ఓటరు సర్వే పరిశీలన

జి.సిగడాం: ఓటర్ల నమోదు సర్వే హేతుబద్ధంగా నిర్వహించాలని జిల్లా స్పెషల్ జాయింట్ కలెక్టర్ మురళీకృష్ణ అన్నారు. మండలంలోని నడిమివలసలో ఇంటింటా ఓటరు నమోదు సర్వేను మంగళవారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ 40,41 నంబరు బిఎల్‌ఒలు చేపట్టిన సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బిఎల్‌ఒలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఇంటింటా సర్వే చేపట్టాలన్నారు. ఒకే డోర్ నంబరులో 10కి మించి ఓటర్లుంటే పరిశీలించాలన్నారు. మార్పులు,


సర్వేను పరిశీలిస్తున్న మురళీకృష్ణ

చేర్పులుంటే సంబంధిత ఫారంలో ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో చేపడుతున్న రీ సర్వే డేటా ఎంట్రీ పనితీరును తనిఖీ చేశారు. ఈయన వెంట తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

జాతీయస్థాయి కవితలకు ఆహ్వానం

ఆమదాలవలస : విశ్వ సాహితీ సంస్థ ఆధ్వర్యాన జాతీయ స్థాయి కవితలకు ఆహ్వానం పలుకుతున్నట్లు విశ్వసాహితీ సంస్థ అధ్యక్షుడు పాతిన వరాహానరసింహం మాస్టారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రచయితలు కవితా సంకలనానికి 25 వరుసలకు మించని వచన/పద్య కవితలను ఆగస్టు 31లోగా అందేటట్లు పంపించాలని కోరారు. సామాజిక సమస్యలను ప్రతిబింబించే అభ్యుదయ కవితలను ఫోన్లో టైప్ చేసి 9490283743 నంబరుకు వాట్సాప్‌లో పంపించాలని తెలిపారు. రచనపై రచయిత పేరు, చిరునామా, ఫోన్ నంబరు విడిగా రాయాలన్నారు. హామీ పత్రం తప్పనిసరిగా జత చేయాలని, కవిత 25 లైన్లకు మించరాదని తెలిపారు. ఎంపిక చేసిన కవితలతో కవితా సంకలనం వేయబడి నవంబర్ నెలలో ఆవిష్కరించబడునని తెలిపారు. హార్డు కాపీని విశ్వసాహితీ సంస్థ కార్యదర్శి కె.జనార్ధనరావు, సాహితీనగర్, బి.ఆర్.నగర్, ఆమదాలవలస - 532185, శ్రీకాకుళం జిల్లా చిరునామాకు పంపాలని తెలిపారు.

ఎంపీని విమర్శించే స్థాయి స్వరూప్‌కు లేదు


మాట్లాడుతున్న గోవిందరాజులు

కోటబొమ్మాళి: జిల్లా వాణిని ఢిల్లీ స్థాయిలో వినిపిస్తున్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడును విమర్శించే స్థాయి వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు మెంటాడ స్వరూప్‌కి లేదని టిడిపి కళింగ వైశ్య బిసి సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు, కళింగ వైశ్య నేత పి.వి.రమణలు మండిపడ్డారు. రాజకీయ గుర్తింపు కోసం ఎంపీపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడవద్దని హితవు పలికారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని వెనుకబడిన తరగతులను ఒబిసిలో చేర్చేందుకు ఎంపీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, అప్పటి కేంద్ర మంత్రి, ఎన్‌సిబిసి చైర్మన్లను సంఘ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారని అన్నారు. సమావేశంలో మొగిలిపురి హరిహర రాజు, అనంతపట్నాయికుని సురేష్ పాల్గొన్నారు.


బీమా అందజేస్తున్న విజయ

తులసమ్మ కుటుంబాన్ని ఆదుకుంటాం

జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

సోంపేట : మండలంలోని మామిడిపల్లిలో ఇటీవల పాము కాటుతో మృతి చెందిన దున్న తులసమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ హామీనిచ్చారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద మంగళవారం రూ.పది వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరలోనే మృతురాలి కుమార్తె అకౌంట్‌కు మిగిలిన బీమా సొమ్ము జమ అవుతాయని అన్నారు. తులసమ్మ కుమార్తెల విద్యాభ్యాసానికి, ఇతర అవసరాలకు తాము తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నిమ్మ దాసు, సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపిటిసి దున్న మాధవరావు, లింగరాజు, వెంకటేష్, లక్ష్మణరావు, తాతారావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో పాతబస్టాండ్ కూడలి వద్ద ధర్మ శాస్తా సన్నిధానం ట్రస్టు ఆధ్వర్యాన ఈ నెల 9న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, ఈ శిబిరంలో పెద్దఎత్తున యువత పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు 102 ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, పి.జి.గుప్తా, కూన వెంకటరమణమూర్తి, శాసపు జోగినాయుడులు పిలుపునిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఆవశ్యకతను తెలియజేస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోగినాయుడు మాట్లాడుతూ రక్తం అనేది డబ్బుతో కొనలేనిదని, రక్తం విలువ


ర్యాలీ నిర్వహిస్తున్న స్టార్ వాకర్స్ సభ్యులు

వెలకట్టలేనిదని, మనిషి నుంచి మాత్రమే లభ్యమయ్యే రక్తం మరొకరికి ప్రాణాదారమవుతోందని అన్నారు. నగరంలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు, ఇతర ప్రజా సంఘాలు కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ బృహత్తర మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు బరాటం సంతోష్, కోరాడ శంకర్, పాలకొండ ప్రశాంత్, బరాటం శేఖర్ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న పూర్ణచంద్రరావు

ఇండోర్ స్టేడియం నిర్మించేదెప్పుడు?

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గలో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి చేయాలని మాజీ మున్సిపల్, జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యుడు చైర్మన్ కోత పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. 2018లో రూ.2 కోట్ల వ్యయంతో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అప్పటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేశారని, పనులు కూడా పునాదుల దశకు వచ్చి నిర్మాణం ఆగిపోయిందని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో జాప్యం చేసిన కారణంగా పనులు పూర్తిగా ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జంట పట్టణాల్లో వందలాదిగా షటిల్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉన్నారని, ఇండోర్ స్టేడియం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక మంది క్రీడాకారులు జీడి పరిశ్రమల కల్లాల్లోను తర్ఫీదు పొందాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ, రాష్ట్ర క్రీడల నిర్వహణ అధికారులు, ప్రభుత్వం తక్షణం స్పందించి ఇండోర్ స్టేడియం పూర్తి చేసి క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

టిడిపి టిక్కెట్ మత్స్యకారులకు అడిగే దమ్ముందా?

వజ్రపుకొత్తూరు: పలాస నియోజకవర్గం టిడిపి టిక్కెట్ మత్స్యకారుల కోసం అడిగే దమ్ము ఆ పార్టీలోని నాయకులకు ఉందా? ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, మండల అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు, అధికార ప్రతినిధి మామిడి భాస్కరరావు అన్నారు. ఎంపిపి ఛాంబర్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గౌతు కుటుంబానికి ఊడిగం చేయడం తప్ప మత్స్యకారుల చిరకాల వాంఛ ఎమ్మెల్యే టిక్కెట్ సాధన కోసం చేసే ప్రయత్నాలు ఏమిటని ప్రశ్నించారు. 2009లో జుత్తు జగన్నాయకులు చేతిలో, 2019లో మత్స్యకార ముద్దు బిడ్డ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతిలో గౌతు కుటుంబం పరాభవం మూటగట్టుకుందని అన్నారు. 2024లో గౌతు శిరీషను చిత్తుగా ఓడించడం తథ్యమన్నారు.

జీడి రవాణాకు చర్యలు తీసుకోవాలి

పలాస : జీడి పప్పు రవాణాపై పర్మిట్ లేకుండా చేయాలని వ్యాపారులు కోరారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ జాయింట్ డైరక్టర్ పి.సుధాకర్ ఎఎంసి కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. విషయం తెలుసుకున్న వ్యాపారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ జీడి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ జీడి పప్పు మార్కెట్ చేయడానికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ... ప్రభుత్వం దృష్టికి ఈ సమస్య తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎఎంసి చైర్మన్ పివి.సతీష్ కుమార్, ఎఎంసి ఇన్‌ఛార్జి కార్యదర్శి పద్మ, పిసిఎంఎ అధ్యక్షుడు మల్లా సురేష్‌కుమార్, కార్యదర్శి కె.వి.శివకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిఎం శ్రీనివాసబాబా

నిర్వహణపై అవగాహన అవసరం

జలుమూరు: స్వయంశక్తి సంఘాల మహిళలు నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని ఫైనాన్స్ విభాగం డిపిఎం శ్రీనివాసబాబా అన్నారు. వెలుగు కార్యాలయంలో ఫైనాన్సియల్ మేనేజ్ మెంట్పై గ్రామైక్య సంఘం అధ్యక్షులకు, విఒఎలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. నిధులు వినియోగం, ఖాతాలు నిర్వహణ, పొదుపు, తదతర విషయాలు వివరించారు. కార్యక్రమంలో ఎసి కొండలరావు, ఎపిఎం శ్రీనివాసరావు, అధ్యక్షురాలు పిట్ట వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



నౌపడ: సంతబొమ్మాళి మండలం నౌపడశాఖ గ్రంథాలయానికి గ్రామానికి చెందిన పి.నగేష్ శర్మ పలు సాంస్కృతిక పుస్తకాలను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ మేరకు గ్రంథాలయానికి వెళ్లి ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి బి. రూపావతికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠకులు, విద్యార్థులు సాంస్కృతిక విజ్ఞానంతో పాటు చారిత్రాత్మక పుస్తకాల అధ్యయనం చేయాలని ఆకాంక్షించారు. హెల్పర్ ప్రసాద్ పాఠకులు పాల్గొన్నారు.

పథకాల పంపిణీలో అవినీతికి తావులేదు

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- బూర్జ

సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేస్తున్న సమయంలో ఎటువంటి సిఫార్సు లేకుండా, అవినీతికి తోవలేకుండా నేరుగా అందజేస్తున్న ఘనట సిఎం జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఓ.వి.పేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ తప్పనిసరిగా పింఛను వచ్చేలా పనిచేస్తున్నామని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు ఆపలేదని అన్నారు. ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు డైరెక్టర్ కండాపు గోవిందరావు, సర్పంచ్ మెట్ట అమ్మయమ్మ పాల్గొన్నారు.



బూర్జ : మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

రణస్థలం : మండలంలోని పాతర్లపల్లి సచివాలయం పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, సూరంపేట గ్రామాల్లో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గడపగడపకు మన మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జడ్‌పిటిసి టొంపల సీతారాం, లావేరు ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఎటిఎం మోడల్

ప్రజాశక్తి- రణస్థలం



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మండలంలోని చిన్నపట్నానపేటలో పట్నాన సత్యనారాయణ పొలంలో మంగళవారం కూరగాయలు పంటలతో మంగళవారం ఎటిఎం మోడల్ వేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి రాంబాబు మాట్లాడుతూ ఎటిఎం మోడల్‌లో ఒక బెడ్ వెడల్పు నాలుగు అడుగులు మధ్యలో ఒక అడుగు కాలువ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసుకున్న బెడ్డపై దుంప జాతి, కాయగూరలు, ఆకుకూరలు, బహువార్షిక జొన్న, సజ్జ తదితర పళ్ల నిర్ణీత కొలతల ప్రకారం వేసుకోవాలన్నారు. 365 రోజులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మంచిగా ఆచరించడం వల్ల నిరంతరం కూరగాయలు దిగిబడిన పొందవచ్చునని పేర్కొన్నారు. నేలను 365 రోజులు కప్పి ఉంచవచ్చును ఇలా చేయడం వల్ల పౌష్టికాహారంతో పాటు మంచి నేలలు కూడా తయారై చీడపీడల యాజమాన్యం సులువుగా చేసుకోవచ్చునని అన్నారు. ఈ విధంగా మోడల్స్ వేయడం వల్ల తక్కువ ప్రదేశంలో ఎక్కువ ఆదాయం ఎక్కువ రకాల పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్దన్న, వెంకటరమణ, ఐసిఆర్‌పిలు అంజలి, వెంకటలక్ష్మి, ఇంద్రావతి, వరలక్ష్మి, సత్యనారాయణ, హేమంత్, శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న రాజ్యలక్ష్మి

రోడ్డు పనులు వేగవంతం

ఇచ్ఛాపురం : రూ.పది లక్షల వ్యయంతో ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వద్ద నిర్మిస్తున్న రోడ్డు పనులను వేగవంతంచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 15వ వార్డు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ నుంచి దానంపేట ఆంజనేయ విగ్రహం వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ ఈశ్వరరావు, కౌన్సిలర్లు పిలక ఈశ్వరి, నీలాపు లక్ష్మి, కౌన్సిలర్ ప్రతినిధులు విజయభాస్కర్‌రెడ్డి, నీలాపు ఢిల్లీ పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న వైద్యాధికారి పాపారావు

పాడి రైతులు అప్రమత్తం

వజ్రపుకొత్తూరు : రైతులు పాడి పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ గూడ గిరిజ, ప్రతినిధి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని గరుడభద్ర పంచాయతీ గరుడభద్ర, మర్రిపాడు, హరిజనపేట, టి.గడూరు గ్రామాల్లో ఉన్న పాడి పశువులకు పశు వైద్య అధికారి మెట్ట పాపారావు మంగళవారం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ముద్ద చర్మ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ ఎ.దానెసు, ఉప సర్పంచ్ ఎం.పార్వతి, యువజన సంఘం అధ్యక్షులు వై.సంతోష్‌కుమార్, జి.నగేష్, సచివాలయం వెటర్నరీ సహాయకులు పృథ్వీ పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న సుశాంత్‌కుమార్

మొక్కలు నాటాలి

ఇచ్ఛాపురం : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సుశాంత్ కుమార్ అన్నారు. స్థానిక హెబ్రోను మిషన్ స్కూల్ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఏటా పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించి క్రమంలో భాగంగా వి.కె.పేట స్టేట్ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యాన 30 వేప మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఔషధ లక్షణాలు ఉన్న మొక్కలు నాటడం వల్ల మంచి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూన్ వెస్లీ, డైరెక్టర్ మంజు వెస్లీ, లాభాల రాజ్యలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కరరావు, సునీత మహాపాత్రో, సల్మాన్ పాల్గొన్నారు.

నేడు 'నా భూమి - నా దేశం' ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్



నగరంలోని గాంధీ స్మృతివనంలో నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు కార్యక్రమ నోడల్ అధికారి, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి-నా దేశం, 'నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం' కార్యక్రమాలను ఈనెల 15వ తేదీ లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 910 పంచాయతీల్లో ఒక్కో పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో 75 మొక్కలు చొప్పున జిల్లావ్యాప్తంగా 68,250 మొక్కలను నాటే కార్యక్రమాన్ని మహోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో దేశభక్తిని నింపడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే సందేశం ఇమిడి ఉందని తెలిపారు. కార్యక్రమం నిర్వహించిన ప్రాంతం వద్ద శిలాఫలకాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని, వాటిపై స్థానిక వీరుల పేర్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశం ఉంటాయని తెలిపారు.

సూర్యచంద్రరావు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడంలోనూ, రవాణా, విద్య, వ్యాపార రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన జామి సూర్యచంద్రరావు జీవితం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలోని మాధవ మోటార్స్ సమీపాన మంగళవారం ఆయన సంస్మరణ సభలో పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వానిజ్య వేత్తగా, విద్యావేత్తగా సామాజిక రంగాల్లో తన వంతు సేవలందించారన్నారు. ఇంజినీరింగ్, డెంటల్ కళాశాలల ఏర్పాటులో ఆయన కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు



చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న లక్ష్మీదేవి

మాదారపు వెంకటేష్, గైనిక్ వైద్యులు డాక్టర్ దానిటి శ్రీధర్, రాజు, మోహన్‌రెడ్డి, డాక్టర్ పాండురంగారావు, ఐ.కె.రావు, సాగర్, సంతోష్, ప్రసాద్, వీరభద్రరావు, దుప్పల వెంకట్రావు, జామి భీమశంకర్ పాల్గొన్నారు.

క్రీడల్లో పున్నయ్యచౌదరికి డాక్టరేట్



డాక్టరేట్‌ను స్వీకరిస్తున్న పున్నయ్యచౌదరి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సెయింట్ మదర్ థెరిసా యూనివర్సిటీ, ఆస్ట్రేలియా, యుఎస్‌ఎలోని జెబిఆర్ హార్వర్డ్ ద్వారా గుర్తింపు పొందిన కరణం పున్నయ్య చౌదరిని ఎంపిక చేసి మలేషియాలోని కౌలాలంపూర్‌లో క్రీడా విభాగంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. చౌదరి బ్యాడ్మింటన్‌లో 1965-66లో పాటియాలాలో మొదటి ఎన్‌ఐఎస్ డిప్లొమా కోచ్‌గా పనిచేశారు. అంతర్జాతీయ అంపైర్‌లకు కోచ్‌గా వ్యవహరించారు. కోచ్‌గా 60 ఏళ్ల పాటు బ్యాడ్మింటన్‌కు సేవలందించారు. పూర్వ మద్రాస్ రాష్ట్రం నుంచి 1968కి ప్రాతినిధ్యం వహిస్తూ హిమాలయాలలో మూడు భగీరథి శిఖరాలను విజయవంతం చేశారు. ఆయనకు డాక్టరేట్ రావడంపై బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ నటుకుల మోహన్, కో-చైర్మన్ తర్లాడ అప్పలనాయుడు, హానరబుల్ ప్రెసిడెంట్ ఎ.వేణుగోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ధవళ రాజేంద్రకుమార్, డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్క రామకృష్ణ, కార్యదర్శి అజయ్ చక్రవర్తి, ట్రెజరర్ గండేపల్లి జగన్నాథరావులు హర్షం వ్యక్తం చేశారు.

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉపాధ్యాయులకు సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఉద్ధానం రామకృష్ణాపురం సర్పంచ్ చింత పద్మావతి అన్నారు. ఇటీవల బదిలీలపై, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామస్తులు ఉపాధ్యాయులను ఎల్లవేళలా అతిథులుగా భావిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దుప్పల అప్పారావు, కలివరపు రామకృష్ణ, గొరకల తులసీదాసు, లఖినాన కరుణాకర్‌లకు దుశ్శాలువ కప్పి సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత నారాయణ, ప్రధానోపాధ్యాయులు పి.కిషోర్, పేరెంట్ కమిటీ అధ్యక్షులు కళ్యాణి, ఉపాధ్యాయులు రమేష్, ప్రతాప్, సంతోషిని, కృష్ణవేణి, మహందాత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురు అవయవదానం

శ్రీకాకుళం అర్బన్ : ప్రపంచ శరీర అవయవదానం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా సర్వజన ఆస్పత్రిలో మంగళవారం పలువురు అవయవదానం చేశారు. వీటికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసి వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. మరణాంతర శరీర అవయవదానాన్ని అంగీకరించి పత్రాలను అందించిన వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు కోత ధర్మారావు, విశ్రాంత ఎఒ కె.దైవకటాక్షం, పురుషోత్తం, పాపారావు, మిస్క కృష్ణయ్య, కళావతిలు ఉన్నారు. కార్యక్రమంల సవిత్రిబాయ్ పూలే ట్రస్టు అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మి, అనాటమి హెడ్, వైస్ ప్రిన్సిపాల్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



నామినేషన్‌ను స్వీకరిస్తున్న ఎంపిడిఒ వాసుదేవరావు

సర్పంచ్ స్థానానికి రెండు నామినేషన్లు

ఆమదాలవలస : మండలంలో వివిధ కారణాలతో ఖాళీ అయిన అక్కివరం సర్పంచ్ స్థానానికి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు తెలిపారు. అలాగే మండలంలోని కలివరం పంచాయతీలోని రెండో వార్డుకు ఒక నామినేషన్ దాఖలయ్యాయని అన్నారు. నామినేషన్లు సమర్పించడానికి ఆఖరి తేదీ ఈ నెల 10 సాయంత్రం ఐదు గంటల వరకు గడువు ఉందని తెలిపారు.

రెండు వార్డు స్థానాలకు ఎన్నిక

పొందూరు: పొందూరు, గోకర్ణపల్లి పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల స్థానాలకు ఈ నెల 19న ఎన్నికను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సీపాన హరిహరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మేజర్ పంచాయతీ పొందూరులో 14వ వార్డు సభ్యుడు, గోకర్ణపల్లి పంచాయతీలోని 2వ వార్డు సభ్యులు మృతి చెందడంతో ఆయా ఖాళీలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పొందూరు 14వ వార్డుకు స్టేజ్-1 ఆఫీసర్‌గా పి.వి.రామరాజును, గోకర్ణపల్లి 2వార్డుకు స్టేజ్-1 ఆఫీసర్‌గా ఆంజనేయనాయక్‌ను నియమించినట్లు తెలిపారు.



ఇళ్ల పట్టాను అందజేస్తున్న సర్పంచ్ శంకర్

ఇళ్ల పట్టాలు పంపిణీ

నరసన్నపేట : మండలంలోని జగన్నాథపురం, బండివీధి ఇళ్ల లబ్ధిదారులకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బురవల్లి శంకర్ మంగళవారం పట్టాలను అందజేశారు. ప్రభుత్వం పేదలకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తుందని అన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులకు పట్టాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు పాగోటి రాజారావు, బోయిన బాలకృష్ణ, వార్డు మెంబరు బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆలయ ఆభరణాలు అందజేత

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడ పాలపోలమ్మ ఆలయానికి చెందిన రూ.2 లక్షల విలువైన ఆభరణాలను టిడిపి నాయకులు సుగ్గు శాంతిస్వరూప రెడ్డి అందజేశారు. ఈ మేరకు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లి అందించారు.